www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 27 ఆగస్టు 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 34/3 జె.వి.ఆర్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. సచివాలయంలోని ఇన్‌స్పెక్టర్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిస్టర్లతోపాట వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధి లోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. సచివాల యంలో పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు.

రైతుల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు :రైతన్నలు సంతోషంగా, రారాజుగా ఉండటమే సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులోని ఆర్ అండ్ బి విశ్రాంతి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు బిందు సేద్యం పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను తాము అన్ని రకాలుగా అన్ని విధాలుగా ఆదుకుం టున్నామన్నారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రిప్ ఇరిగేషన్ పరికరాల పంపిణీ వేగవంతంగా సాగుతోందన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని చెప్పారు. ఉద్యానవన పంటలకు బిందు సేద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అప్పట్లో ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్ర చేపట్టిన సమయంలో ..ఈ ప్రాంత నిమ్మ రైతులు నిమ్మకాయలను జగన్మోహన్ రెడ్డికి చూపించి తమ ఇబ్బందులను ఆయన దష్టికి తీసుకువచ్చారని చెప్పారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ ,వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,వాకాటి శ్రీనివాస్ రెడ్డి, సోమా అరుణ, సోమ భాస్కర్, ఎం. శేఖర్, ఎంపిడిఒ నగేష్ కుమారి ఉన్నారు.

వ్యవసాయ పరికాలకు సంబంధించిన పత్రాలు అందజేస్తున్న మంత్రి కాకాణి

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

జగనన్న కాలనీ పనులు వేగవంతం

ప్రజాశక్తి - నెల్లూరు :జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణ పనుల పురోగతిపై హౌసింగ్ విభాగం, ఏపీఎస్ పిడిసిఎల్, నగర పాలక సంస్థ అధికారులతో స్థానిక వెంకటేశ్వరపురంలోని లే అవుట్ ను కమిషనర్ శనివారం పరిశీలించారు. జగనన్న కాలనీ లే అవుట్లలో అవసరమైన మంచినీటి కుళాయిలు కనెక్షన్లు, విద్యుత్ మీటర్ల ఏర్పాటు, రోడ్ లెవెలింగ్ పనులు, పెయింటింగ్, ఇతర నిర్మాణాలు వంటి మౌలిక సదుపాయాలు, ఇతర వసతులను కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కాంట్రాక్టర్లు, అధికారులను కమిషనర్ ఆదేశించారు. వందశాతం నిర్మాణ పనులు పూర్తయిన గహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.

'కలంపై కవాతు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

'కలంపై కవాతు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని జెట్టిశేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో 'ప్రజాశక్తి' జర్నలిజం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఉన్నం వెంకటేశ్వర్లు రచించిన 'కలంపై కవాతు' అను కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. సాహితీ స్రవంతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి.గోపినాథ్ అధ్యక్షత వహించారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సమకాలీన అంశాలను మార్క్సిజానికి అన్వయించి కవిత్వీకరించినప్పుడు మాత్రమే ఆ కవిత్వం పదికాలాలపాటు నిలుస్తుం దన్నారు. 'ప్రజాశక్తి' జర్నలిజం కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఉన్నం వెంకటేశ్వర్లు రచించిన 'కలంపై కవాతు' అను కవితా సంపుటిలోని కవితా వాక్యాల్లో ప్రస్తుత సమస్యలను మార్కిస్టు ధోరణిలో వివరించి పరిష్కార మార్గాలను కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. ఉన్నం వెంకటేశ్వర్లు రచించిన కవితా సంపుటిలో సమాజానికి తాను చెప్పదలుచుకున్న విషయాన్ని ఎలాంటి బెరుకు లేకుండా సూటిగా చెప్పిన విధానం అద్వితీయ మన్నారు. పట్టణీకరణ పేరుతో విధ్వంసం అవుతున్న గ్రామాలు, మార్కెట్ మాయాజాలంలో చిక్కుకుంటున్న సామాన్య ప్రజల జీవితాలు, కార్పొరేటీకరణ దెబ్బకు చిన్నా భిన్నం అవుతున్న చిరువ్యాపారాలు నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న కష్టాలను కళ్ళకు కట్టినట్లు ఈ కవితా సంపుటిలో కనిపిస్తున్నాయన్నారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మేనేజర్ జయరామిరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మోహన్‌రావు, నాయకులు బలరాం, నగేష్, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు :వర్షాకాలం నేపథ్యంలో నగర వ్యాప్తంగా డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి దోమల వ్యాప్తి నిర్మూలనకు ప్రత్యేక దృష్టిసారిం చాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా ఆర్.టి.సి బస్టాండ్, కొత్త హాల్ సెంటర్, కనక మహల్ సెంటర్, నర్తకి సెంటర్, అర్చన సెంటర్, రంగనాయకుల పేట, రైల్వే స్టేషన్, ఆర్.డి.ఓ కార్యాలయం, సంతపేట నాలుగు కాళ్ల మండపం తదితర ప్రాంతాలను శనివారం ఉదయం అధి కారులతో కలిసి పరిశీ లించారు. స్థానికంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించి అధికారులు, సిబ్బందికి వివిధ సూచనలు చేశారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ సూపర్‌వైజర్లు, కార్యదర్శులు ఉన్నారు.

వార్డుల్లో పర్యటిస్తున్న కమిషనర్ వికాస్ మర్మత్

మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో విక్కిరాలపేట రోడ్డులోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్ లో మదర్ థెరిసా జయంతి వేడుకలు శనివారం నిర్వహించడం జరిగింది. సేవా సమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడారు. రోగులకు, అనాధలకు, వద్దులకు సేవలు అందించిన మాతమూర్తి మదర్ థెరిసా అని కొనియాడారు. దాతల సహకారంతో వద్దులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. మైత్రేష్, చరణ్ తేజ పాల్గొన్నారు.

పొదలకూరు : గాయత్రి విద్యామందిర్‌లో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ చైతన్య మాట్లాఆరు. విద్యార్థులకు ఆమె జీవిత చరిత్ర కు సంబంధించి వ్యాస రచనలు, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు ఉన్నారు.

మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర టిడిపి కార్యాలయంలో ఉలవపాడు మండలం మన్నేటికొట గ్రామానికి చెందిన కాట్రగడ్డ సుబ్బారావుకు ట్రైసైకిల్ ని శనివారం అందజేశారు. కందుకూరు నియోజ కవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, గొత్తుల జనార్ధన్ ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి దేవస్థానం పునర్ నిర్మాణం కోసం ఎం ఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి కృషి చేస్తున్నారు. సెప్టెంబర్ 7న తేదీన అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం జరగ నుంది. శనివారం ఎంఎల్ఏ ఆఫీస్‌లో ఎంఎల్ఏ మహీధర్ రెడ్డి సమక్షంలో తోకల కష్ణారావు భార్య నిర్మల రూ 25,116, కట్టా శ్రీనివాసులు భార్య బాల నాగమణి రూ 5,116లు,అలాగే రాజా భవీన్ రూ 5,116 విరాళం అందజేశారు. ఎంఎల్ఏ వారికి అభినందనలు తెలిపారు.

వైసిపి నేత 'కావల్ రెడ్డి'కి పితృవియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని కొత్త కోడూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ కావల్ రెడ్డి రంగారెడ్డికి పిత వియోగం కలిగింది. రంగారెడ్డి తండ్రి వెంకట సు బ్బారెడ్డి (72) శనివారం మ తి చెందారు. వెంకట సుబ్బా రెడ్డి మరణం పట్ల వైసిపి కార్యకర్తలు, నాయకులతోపాటు పలు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు విచారం వ్యక్తం చేశారు. రైతు కుటుంబానికి చెందిన కావల్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డికి జిల్లాలో వ్యాప్తంగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నారు. జిల్లాలోని రాజకీయ వర్గాల్లో వెంకట సుబ్బారెడ్డి పేరు తెలియనివారు లేరు. అయన కుమారు డు రంగారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సమీప బంధువు. వెంక ట సుబ్బారెడ్డి భౌతికఖాయాన్ని రాజకీయ పార్టీలు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు.

వెంకట సుబ్బారెడ్డి (ఫైల్)

'నారాయణ'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి నెల్లూరు :నారాయణలో ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియో లాజికల్ మానిటరింగ్ పద్ధతిలో వెన్నుపూసకు సంబంధించిన క్లిష్టమైన సమస్యకు విజయ వంతంగా శస్త్రచికిత్స నిర్వహించినట్లు ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్.ఎ సాయికిరణ్ తెలిపారు. శనివారం నారాయణ దంత వైద్యశాలలో విలేక రుల సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ముత్తుకూరు మండలం, గోవిం దరెడ్డిపాళెంకు చెందిన సుప్రియ(23), అన్నమయ్య జిల్లా, కలకాడు మండలం, కోనపగారిపల్లెకు చెందిన ఉమాదేవి(77) గత కొద్ది నెలలుగా మెడనొప్పి, చేతులు, కాళ్ల తిమ్మిర్లుతో బాధపడుతూ చికిత్స నిమిత్తం నారాయణ హాస్పిటల్లోని న్యూరోసర్జరీ విభాగంలోని డాక్టర్లను సంప్రదించారన్నారు. వీరికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వెన్నుపూసకు సంబంధించిన క్లిష్టమైన సమస్య వల్ల నరాల పైన ఒత్తిడి కారణంగా మెడనొప్పి, తిమ్మిర్లు వచ్చినట్లు నిర్ధారిం చామన్నారు. అందుకు అవసరమైన శస్త్ర చికిత్స నిర్వహిం చినట్లు తెలిపారు. నారా యణ హాస్పిటల్ మెడికల్ సూప రింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నారాయణ హాస్పిటల్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి ఉన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభ శనివారం కందుకూరు అంబేద్కర్ విగ్రహ కూడలిలో జరిగింది. ముందుగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అరుణోదయ కళాకారులు , ప్రజానాట్యమండలి కళాకారులు, బహుజన కళాకారులు ఆటా పాటలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విమలక్క ఏపూరి సోమన్న, గండవరపుశేషయ్య ,కోడూరి నాంచార్లు గానాలాపన చేసారు. బి.వెంకటేశ్వర్లు, పాలేటికోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, పేరం సత్యం, రావినూతల మోహన్, డి.మాధవరావు, పొనుగోటిప్రభాకర్ ,బూసి సురేష్, షేక్ గౌస్ ఉపాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని 24 వ డివిజను ఆర్.డి.టి కాలనీలో కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం పర్యటించి స్థానిక సమస్యలపై ఆరా తీశారు.కాలనీ రాకపోకలకు అవసరమైన రోడ్డు నిర్మాణం, విద్యుత్ దీపాలు, డ్రైను కాలువలను త్వరితగతిన ఏర్పాటు చేస్తామని తెలిపారు.కాలనీ ప్రజలకు అవసరమైన ఆధార్, రేషన్, ఓటరు ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు స్థానికంగా ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కషి చేస్తామని కమిషనర్ వెల్లడించారు వైఎస్సార్ సిపి నాయకులు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశ్రమం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు

వాత్సల్య ఆశ్రమం విద్యార్థి చిరంజీవి పోతురాజు సాయి ప్రతిభ కనబరిచారు. ఐ.ఐ.టి. భువనేశ్వర్‌లో బి.టెక్ సీట్ సాధించారు. జనహిత -వాత్సల్యలో నివాసముంటూ నెల్లూరు నగరంలో లని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ విశ్వ సాయి జూనియర్ కళాశాలలో జూనియర్, సీనియర్ ఇంటర్లో 95 శాతం మార్కులు సాధించారు. తదుపరి జెఇఇలో మంచి ఫలితాలను సాధించి ఐఐటిలో సీటు సాధించాడు. భువనేశ్వర్‌లోని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 23 ప్రతిష్టా త్మకమైన ఐఐటిలో ఒకటైన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి బిటెక్ నాలుగేళ్ల కంప్యూటర్ ఇంజినీర్‌లో సీటు సాధించాడు. ఈనెల 24వ వ తేదీ భువనేశ్వర్‌లోని కళాశాలలో చేరాడు. ఈ సందర్భంగా విశ్వ సాయి జూనియర్ కాలేజీలో గల అధ్యాపకుల విశేష కృషి, ఆ సంస్థ అధినేత డాక్టర్ సత్య నారాయణ ప్రత్యేక ప్రోత్సాహంతో తాను ఐఐటీలో సీటు సాధించినానని పి సాయి తెలిపారు. తనను ఎంతో ప్రేమానురాగాలతో ఇంత స్థాయికి తీసుకొచ్చిన జనహిత -వాత్సల్యకు తను రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వసాయి సంస్థ అధినేత డాక్టర్ సత్యనారాయణ సాయిని అభినందించి ఆశీస్సులు అందించారు.

పి సాయి

సంక్షోభంలో వ్యవసాయం

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో పచ్చటి పొలాలను రైతుల నుంచి లాక్కుంటూ నష్టాల ఊభిలోకి బలవంతంగా నెట్టివేస్తున్నాయి. రహదారుల నిర్మాణం, రైల్వే లైనుల నిర్మాణం (సాగర్‌మాల, భారత్‌మాల) కోసం రైతులకు మాయమాటలు చెప్పి స్వాధీనం చేసు కుంటున్నాయి. పంటలు పండించే భూములను ప్రజాఉపయోగార్థం తీసుకొనే హక్కు ప్రభుత్వానికి ఉన్నప్పటికీ 2013 భూ సేకరణ చట్టాని అనుసరించి భూములను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. అయితే భూములను స్వాధీనం చేసుకొనే సమయంలో గ్రామ సభలు, రైతులతో సమావేశం, రైతుల అంగీకారం తీసుకోవాల్సి ఉంది. అదే సమయంలో మార్కెట్ రేటు కంటే నాలుగు రెట్లు అధనంగా చెల్లించి తీసుకోవాలి. రాష్ట్రంలో సాగర్‌మాల, భారత్‌మాల పేర్లతో రహదారుల నిర్మాణం, రైల్వే లైన్ల నిర్మాణం పనుల నిమిత్తం రైతుల నుంచి స్వాధీనం చేసుకుంటున్న భూములకు ప్రభుత్వం నామమాత్రంగా నగదు చెల్లిస్తుంది. ఈ చెల్లింపులను రైతులు వ్యతిరేకిస్తు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వాలు మాత్రం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. రైతులు చేస్తున్న ఆందోళనలకు మామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ఇస్తు ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరుకు సిద్ధం అవుతున్నాయి. సెప్టెంబరు నెలలో నిర్వహించతలపెట్టిన జి-20 దేశాల సమ్మిట్ నేపథ్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని సుర్జిత్ భవన్‌లో ఆర్థిక వేత్తలు, మేధావులు, పాత్రికేయులు,రాజకీయ వేత్తలు నిర్వహించ తలపెట్టిన వియ్-20 పీపుల్స్ సమ్మిట్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం భగ్నం చేసే ప్రయత్నం చేసింది. ఈ నిరంకుశ విధానానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పనున్నట్లు వామపక్ష పార్టీలు స్పష్టం చేస్తున్నాయి. గత ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులకు వైసిపి నాయకులు చేసిన వాగ్ధానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 24వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు హాజరై ప్రభుత్వానికి తమ సత్తాను చాటారు. విజయవాడలో నిరుద్యోగ సమస్యపై డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు విశేష స్పందన కనిపించింది. జిల్లా నుంచి యువత భారీగా హాజరై ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో చేసిన వాగ్ధానాల్లో ప్రధానమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రతి ఏడాది ప్రకటిం చడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదంటూ తమ వాదనను నిరుద్యోగ యువత గట్టిగా వినిపించింది. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో నగరంలోని రూరల్ నియోజకవర్గంలో అధికార పార్టీకి చెందిన నాయకులు వేగంగా శంఖుస్థాపనలు చేస్తూ , ప్రతిపక్ష పార్టీ నేతలను విమరిస్తు ప్రజలను ప్రసన్నం చేసుకొనే పనిలో నిమగ్నమైఉన్నారు.

వీక్షణం

మాదక ద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మాదక ద్రవ్యాలు ప్రాణాలకు ముప్పు తెస్తాయని స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ బా లకష్ణ హెచ్చరిం చారు. తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో శనివారం మాదకద్రవ్యాలతో నెలకొంటున్నదుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన జరిగింది. సెబ్ సిఐ బాలకష్ణ, ఇన్‌ఛార్జి ఎంఇఒ డి. జయరామా నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సుధాకర్, ఇన్‌ఛార్జి మెడికల్ ఆఫీసర్ కె. రమేష్, మహిళ పోలీసు పి. సింధు తదితరులు పాల్గొన్నారు. సిఐ బాలకష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల విని యోగంపై విద్యార్థులకు అవగాహన ఉండాల న్నారు. ప్రధానంగా యువత చెడు మార్గంలో తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నట్ల సిఐ బాలకష్ణ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు వివరించారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న, రవాణా చేసినా క్రయ విక్రయాలు చేపట్టినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరిం చారు. భవి ష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాల్సిన యువత చె డు స్నేహాల కారణంగా మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ప్రాణా లను పోగొట్టుకుం టున్నారని సీఐ బాలకష్ణ ఆవే దన వ్యక్తం చేశారు. ఈ విష యమై విద్యార్థులు అవగాహన ద్వారా యువతలో చైతన్యం తీసుకు రావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు: ఉన్నతధికారుల ఆదేశాలు మేరకు కందుకూరు స్పెషల్ ఇన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ వారి ఆధ్వర్యంలో మాదకద్రవ్యల నివారణలో భాగంగా ఉలవపా డులోని పభుత్వ హైస్కూల్లో శనివారం మాదక ద్రవ్యాలకు వ్యతిరే కంగా అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. హైస్కూల్ విద్యార్థుల తో పాటు ఎమ్.ఇఒ. పి. వి. రమణయ్య, హెడ్ మాస్టర్ ఒ. ఆదిశేషయ్య, ఉపాధ్యా యులు వి. వి. సుధాకర్,ఆర్.ఫణి రాజు,కె. మానస, కె. అశ్విని పాల్గొని తమ సందే శాలు అందజేశారు. ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడారు .మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల న్నారు. ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు తో పాటు హెడ్ కాన్స్టేబుల్ ఎస్. కె. మహబూబ్ బాషా, కానిస్టేబుల్ పోలీస్ బాషా ఉన్నారు.

వెంకటాచలం : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నెల్లూరు-2, సి.ఐ. వి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చెముడుగుంటలోని జెడ్‌పి హైస్కూల్లో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో సి.ఐ. మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల చాలా అన ర్థాలు జరుగుతున్నాయన్నారు. మాదక ద్రవ్యా లకు దూరంగా ఉండాలన్నారు. భాస్కరరావు, రమణ, సబ్ ఇన్‌స్పెక్టర్ శకుంతలదేవి ఉన్నారు.

3,500 మందికి దంత పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ దంత వైద్య శాలలోని ఓరల్ మాక్సి లో ఫీషియల్ సర్జరీ విభాగంలో 3,500 దంత సంబంధిత శస్త్ర చికిత్సలు పూర్తి చేసినట్లు నారాయణ దంత వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్ తెలిపారు. శనివారం ఇటీవలి కాలంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారితో కలసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ రెజినాల్డ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన కాని, నోటిలో ఏర్పడిన గడ్డలు కాని, పుట్టుకతో వచ్చే ముఖ, దంత సంబంధిత సమస్యలకు శస్త్ర చికిత్సలు అత్యంత అధునాతన పద్ధతులలో, సురక్షితంగా చేయగల సామర్థ్యం ఉన్న ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ విభాగం నారాయణ దంత వైద్యశాలలో అందుబాటులో వుందన్నారు. ఈ విభాగంలో అత్యంత నిష్ణాతులైన వైద్య బందం, అధునాతన యంత్ర పరికరములతో జిల్లాతో పాటు పరిసర ప్రాంత జిల్లాలలో ఎక్కడా లేని విధంగా అత్యంత ఆధునిక యంత్ర పరికరాలు తమ వైద్యశాలలో ఉన్నాయన్నారు. ఓరల్ సర్జరీ విభాగధిపతి డాక్టర్ డి. సత్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన దవడ ఎముకలు విరగడం, నోటి క్యాన్సర్ గడ్డలు, పిల్లలకు గ్రహణ శూల, గ్రహణ మొర్రి. దవడలకు సంభందించిన అన్ని రకముల శస్త్ర చికిత్సలు విజయవంతం గా చేస్తున్నట్లు తెలిపారు. అనేక మంది రోగులు అవగాహనలేమితో చెన్నై వంటి దూర ప్రాంతాలకు వెళ్ళడం, మరికొంత మంది వ్యాధి తీవ్రతతో చికిత్సల నిమిత్తం నారాయణ దంత వైద్యశాలకు రావడం చూస్తున్నా మన్నారు. నారాయణ మెడికల్ గ్రూప్ ఏజిఎం సి. హెచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దంత వైద్యంలో 9 రకాల ప్రత్యేక విభాగాలతో పాటు, 92 మంది స్పెషలిస్ట్ వైద్యుల సేవలు నారాయణ దంత వైద్యశాలలో అందుబాటులో వున్నాయన్నారు. నారాయణ దంత వైద్యశాల డీన్ డాక్టర్ నువ్వుల శివకుమార్, కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. సునీల్ ఈ వి. కుమార్, ఓరల్ సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్. సత్య కుమార్, డాక్టర్ కిశోర్ కుమార్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ హరిప్రియ . అరవింద్ రెడ్డి తది తరులు శస్త్ర చికిత్సలు చేయిం చుకొని పూర్తి ఆరోగ్య వంతులైన వారు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

తొలగించిన ఓట్లపై రీ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి :తొలగించిన ఓట్ల జాబితా పై చేపట్టే రీ సర్వేపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఎం వి సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లతో తొలగించిన ఓటర్ల జాబితా పై రీ పరిశీలన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో 6069 ఓట్లు వివిధ కారణాల చేత తొలగించబడ్డాయన్నారు. జిల్లా ఉన్నతి అధికారుల ఆదేశాల మేరకు 6-1-22 నుండి నేటి వరకు ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గం తొలగించిన ఓట్లు జాబితా రీ సర్వే వివరాలు ఎస్ఆర్ పురం 654. ఉదయగిరి1627. వరికుంటపాడు 189. దుత్తలూరు 373. వింజమూరు1109. కొండాపురం193. కలిగిరి 435. జలదంకి1489 ఓట్లు నియోజవర్గం మొత్తం మీద తొలగించబడ్డాయి అన్నారు. వీటిపై పరిశీలన అధికారులుగా ఈ సమీక్ష నిర్వహించడం జరిగిందని అవి సక్రమంగా జరిగాయా లేవా అనేదానిపై రీ సర్వే పరిశీలించి మండలాల వారీగా తొలగించబడ్డ ఓటర్ల జాబితా లో చనిపోయిన వ్యక్తికి ఓటు, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు నమోదయి, ఓటరు నివాస ప్రాంతాలలో కాకుండా ఇతర రాష్ట్రాలకు వెళితే ముందుగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫారం-7 ప్రకారం తీసేసారా అనేదానిపై నివేదిక ఇవ్వాలంటూ జిల్లా ఎన్నికల అధికారికోరారన్నారు. తొలగించబడ్డ లిస్టు మండలాల వారిగా డేటా ఆపరేటర్ల వద్ద తీసుకొని తొలగించిన ఓట్లపై రీ సర్వే చేపడుతున్నామని ఇందులో ఎలాంటిఅనుమానం కలగకుండా నిష్పక్షపాతంగా చేపడతామన్నారు.ఈ నెల 29వ తేదీన తుది జాబితా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్ బాబు అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథ రావు పేట పంచాయతీకి చెందిన నందమూరి తారక రామారావు ,బాలకష్ణ కావలి డివిజన్ అధ్యక్షుడు భీమవరపు.మధు కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న కాంద్ర యువ నేస్తం వ్యవస్థాపకులు కాంద్ర సతీష్ నాయుడు శనివారం సభ్యులచే చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం రూ.11వేలు అందజేసినట్లు గిరిజన జాగతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల.వెంకటపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రైతుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సీతారామపురం: మెట్ట ప్రాంత రైతుల అభివద్ధికి కషి చేయాలని సొసైటీ చైర్మన్ రామిశెట్టి తిరుపతయ్యను మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు కల్లూరి జనార్దన్ రెడ్డిలు కోరారు. శనివారం స్థానిక సొసైటీ కార్యాలయంలో రామిశెట్టి తిరుపతయ్యకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతమైన మండలం లోని రైతుల అభివద్ధికి పనిచేస్తూ వారికి సకాలంలో ఎరువులను రుణాలను అందించాలని కోరారు. అదేవిధంగా రైతుల సమస్యలను ఉన్నత అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ నిధులను రాబట్టుకుని రైతులకు చేయూతనివ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సుకు అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతులకు లబ్ధించేకూరుస్తున్నారన్నారు. సొసైటీల ద్వారా వీలైనంతగా మండలంలో లబ్ధిదారులను గుర్తించి పేద రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో బాలాయపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పానెం చంద్రమౌళి, సీనియర్ వైసీపీ నాయకులు తిరుమలరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, ధనార్జన పాల్గొన్నారు.

కావలి కాలువకు నీటి కష్టాలు..

ప్రజాశక్తి-బిట్రగుంట: నీటి కష్టాలు ఉన్నప్పుడు ఆయన పేరు ను రైతులు తలుచుకుంటారు. కావలి కాలువ మదు బాబుకు1995 నుంచి చూస్తే కావలి కాలువ నీటి నిర్వహణ లో ఆయనకు పేరు ఉంది.కావలి కాలువ కు నీరు రావాలి అంటే సంగం దగ్గర డెల్టా వారి తో ఒక పెద్ద పోరాటమే చేయాల్సిందే. కావలి కాలువకు నీరు చివరకు వెళ్ళాలి అంటే ఒక గగనమేఅలాంటి పరిస్థితుల్లో కండ్ల గుంట మధు బాబు నాయుడు కషి ఎనలేనిది. పార్టీలకతీతంగా ఆయన ను రైతులు తలచు కుంటారు. ఆయన మూడు దశాబ్దాలు గా బాగా కావలి కాలువ నీటి నిర్వహణ లో అవగాహన ఉంది, ఎక్కువ సార్లు కావలి కాలువ చైర్మన్ గాసోమ శిల ప్రాజెక్ట్ ఛైర్మన్‌గా కావలి కాలువ పై అణువు అణువు అవగాహన ఉంది.ఈ రోజు కావలి కాలువ వెడల్పు అవ్వడం , సబ్ కాలువలు అధుని కరణ కాలువ ప్రక్క రోడ్లు మైనర్ కాలువ ల విస్తరణ వీటిలో ఆయన కషి మరువ లేనిది. మదు బాబు చైర్మన్ గా మిగతా డీసీ చైర్మన్ లు నీటి సంఘం చైర్మన్ లు ఒకే తాటి పై ఉండినీటి విషయం లో పోరాడి నీటిని తెచ్చే వారు. తెచ్చిన నీటిని చివరకు పంపి పంటలు దెబ్బ తిన కుండా చేసే వారు .ఈ మధ్యన కావలి కాలువ కు రెండో పంటకు నీరు సక్రం గా రాక పంటలు దెబ్బ తిన్న పరిస్థి తులు లో కండ్ల గుంట.మదు బాబు పేరును రైతు లు తలచు కోవడం చూశాం కొన్ని కారణం లతో ఆయన ప్రజా క్షేత్రం లో దూరము గా మౌనము గా ఉంటూ ఉన్నారు.ప్రజలు , రైతు లు కష్టాలు వచ్చి నప్పుడు ఒక కమిట్ మెంట్ లీడర్ లు గుర్తు కు వస్తారు .అలాంటి సన్నివేశం కావలి కాలువ రైతులు ఈ మధ్యన నీటి కోసం అందోళనలు చేశారు.

24 పంచాయతీలకు 9మందే కార్యదర్శులు..

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఎక్కువగా ఉంది. మండలంలో మొత్తం 24 పంచాయతీలు ఉండగా కేవలం 9 మంది కార్య దర్శులు మాత్రమే ఉన్నారు. దీనివలన పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తు తున్నాయి. పంచాయతీలలో అభివద్ధి సక్రమంగా జరగాలంటే పంచాయతీ కార్యద ర్శులు కీలకం. వీరి కొరత వలన అభివద్ధి సకాలంలో జరడం లేదనే అపవాద కూడా ఉంది. ముఖ్యంగా మండల కేంద్రమైన వరికుంటపాడు, జడ దేవి, తూర్పు చెన్నంపల్లి, గువ్వాడి, కాంచెరువు, నార్త్ కొండయ్య పాలెం పంచాయతీలలో నెలలు తరబడి కార్యదర్శులు లేకపోవడంతో ఇన్చార్జు ల పాలనే సాగుతూ ఉంది. ఉన్నతాధికారులు పర్మినెంట్ పంచాయతీ కార్యదర్శులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించండి

ప్రజాశక్తి-కావలి రూరల్ :అంగన్‌వాడీ సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించాలని కోరుతూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఆయన ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కనీస వేతనం పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు.ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు అనేకసార్లు పెంచారని. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మా వేతనాలు పెంచలేదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని మన ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు.తెలంగాణలో వర్కర్లకు 1,3650, హెల్పర్, మినీ వర్కర్లకు 7,800 వేతనం ఇస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని తెలిపారు.అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీ వర్కర్లకు ఇవ్వడం లేదన్నారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు అంగన్వాడీలు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ప్రతి నెలా 5వ తేదీనే జీతాలు, బిల్లులు ఇవ్వాలన్నారు.2017 నుంచి డీఏ బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదన్నారు.రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని, 300 జనాభా దాటిన అంగన్వాడి మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. పిల్లలకి యూనిఫామ్, అమ్మఒడి అమలు చేయాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు విజయలత ,రమాదేవి, సుశీల, శివలీల ,కామేశ్వరి, జ్యోతి, దీనకుమారి పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్ఎ ఎనలేని కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు శాసనసభ్యుడిగా ఒకటిన్నర సంవత్సర కాలంలోనే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్ని విషయాలపై పూర్తి అవగాహన తెచ్చుకుని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని, ఆయన నియోజకవర్గ అభివద్ధికి చేస్తున్న కషి ప్రశంసనీయమని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అన్ని సచివాలయాల్లో ముగిసిన సందర్భంగా ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఏర్పాటు చేసిన ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం ముగిసిన సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనుల వివరాలు, సమస్యలపై తీసుకున్న చర్యలు, అభివద్ధి పనుల విషయమై వివరించారు.

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

అనంతరం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అందరూ శాసనసభ్యులు అమలు చేయాలని సంకల్పించిన సందర్భంలో చాలా మంది శాసనసభ్యులు ఇలాంటి కార్యక్రమాలు గతంలో చేయలేదన్నారు.ఇప్పుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటిస్తున్న ఎమ్మెల్యేలు నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంపిగా నన్ను ఆశీర్వదించండి :ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డికి తోడుగా నిలిచి ఓటేస్తే తనకు వేసినట్లేనని, నెల్లూరు పార్లమెంట్ స్థానానికి వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని రాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరిన విధంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో తాగునీటి పథకం అభివద్ధి కోసం రూ.42 లక్షల నిధులు అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గురు మోహన్, రూప్ కుమార్ యాదవ్, జె సిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్‌లు డాక్టర్ శ్రావణ్ కుమార్ , షేక్ సర్దార్, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్య అన్నదానం ఆలోచన మహా అద్భుతం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పేద ప్రజల కోసం నిత్యం అన్నదానం చేయడం అనే ఆలోచన కంచి పరమేశ్వర్ రెడ్డి కి రావడం ప్రశంసనీయమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో సాంబశివా ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కోసం ఏర్పాటు చేసిన శాశ్వత భవనాన్ని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కంచి పరమేశ్వరరెడ్డి నిత్యాన్నదానం చేస్తే, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు పరిధిలో 23 వాటర్ ప్లాంట్లు, జిల్లాలో 110 ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం లక్ష మంది తాగునీటిని అందిస్తూ తన సేవా గుణాన్ని చాటుకుంటున్నారన్నారు.ఇలాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నారన్నారు. అలాంటి వారందరిని ఒకే తాటిపైకి తెచ్చి నియోజకవర్గంలో అభివద్ధి కార్యక్రమాలను నిర్వహిం చేందుకు ఏర్పాటు చేసిందే ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం అన్నారు. దీని ద్వారా నియోజకవర్గంలో చేపట్టే అభివద్ధి పనులకు సంబంధించి పూర్తి సమాచారం వెబ్ సైట్ ద్వారా త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ సమస్య నెలకొని ఉందో కూడా అందులో పొందుపరిచి అందరి సహకారంతో వాటిని పరిష్కరించేందుకు కషి చేయనున్నట్లు తెలిపారు.ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచించి తమ ప్రాంత అభివద్ధిపై దష్టి సారిస్తే నూటికి నూరుశాతం సమస్యలు పరిష్కారమై అభివద్ధిలోకి వస్తుందని అన్నారు. నిత్యాన్నదాన భవనాన్ని ఏర్పాటు చేసిన కంచి పరమేశ్వరరెడ్డి, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివగంగై కలెక్టర్ మధుసూదన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , రామకష్ణారెడ్డి , ప్రసాద్ రెడ్డి , నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ రూప్ కుమార్ యాదవ్ ,నియోజవర్గ పార్టీ పరిశీలకులు గురు మోహన్ , జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య , చైర్మన్ వెంకట రమణమ్మ వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్ , షేక్ సర్దార్, ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి నాగులపాటి ప్రతాపరెడ్డి ఐ.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న వేమిరెడ్డి

కావలిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి-కావలి: గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో "విశ్వమాత మదర్ థెరిస్సా జయంతి "కార్యక్రమం శనివారం స్వచ్ఛంద సంస్థల, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాష ఆధ్వర్యంలోఘనంగా జరిగింది. తొలుత డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మదర్ థెరిస్సా చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ప్రభాకర నాయుడు మాట్లాడారు.ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ వినోద్ బాబు, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, వివిధ సంస్థల, ప్రతినిధులు సంస్థలనిర్వాహకులు మొఘల్ సలీం బేగ్, మాలకొండారెడ్డి, రాయపాటి దిలీప్ కుమార్, షేక్ ఖాదర్‌బీ, ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

కావలి డిబిఎస్‌లో

నేటి యువతకు మదర్ థెరిస్సా స్ఫూర్తి ప్రదాత అని డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్ నాయుడు గారు పేర్కొన్నారు. డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన "మదర్ థెరిస్సా జయంతి" సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, శ్రీమతి సుజల, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో

స్థానిక ఏరియా హాస్పిటల్ లో శనివారం ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయిన మనోహర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఇన్చార్జీ సూరిపాక వాసు దేవరావు మాదిగ, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్, మాదిగలు, పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులుగోచిపాతల వెంకటేశ్వర్లుమాదిగ, అక్కిల గుంట ఏసు మాదిగ, కత్తి శివయ్య మాదిగ, ఒంగోలు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏరియాఆసుపత్రి ఆవరణంలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలేసి, ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మన్నెపల్లి రమేష్,దగ్గుమాటి వెంకటేశ్వర్లు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు:స్థానిక కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న అందుకున్న మదర్ థెరిస్సా 113 వ జయంతి నా ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎం భాస్కర్ రావు మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు:స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్షయ వైద్యాధికారి ఖాధర్ వలి శనివారం సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వైద్యాధికారి గోపీనాథ్ తో కలిసి మాట్లాడుతూ మండలంలో ఎంతమంది క్షయ వ్యాధి గ్రస్తులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు.మండలంలో అన్ని కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డీ.ఎన్.ఎంఒ. సిహెచ్ సురేంద్రబాబు, ఉదయగిరి యూనిట్ క్షయ వ్యాధి సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య మండల విస్తరణ అధికారి కొండారెడ్డి, జావిద్, పాల్గొన్నారు. .

ముగిసిన ఇంద్రాక్షీ తిరునాళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు:చుంచులూరు గ్రామంలో శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు ఎంతో ఘనంగా ముగిశాయి.తిరునాళ్లలో భాగంగా చివరిగా అమ్మవారి గ్రామోత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు.ఈ గ్రామోత్సవానికి ఉభయ కర్తలుగా వేమన ఓబయ్య అండ్ సన్స్ వ్యవహరించారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు: 11వ డివిజన్లో మెగా ఉచిత వైద్య శిబిరం నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారీ ఉచిత వైద్య శిబిరం నిర్మిస్తున్నామని ఆ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి.ప్రసన్నకుమార్, దాసరి.వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జరుగుతున్న ఉచిత వైద్య శిబిరంలో కంటి,గర్భకోశ సమస్యలు దంత, ఎముకుల సంబంధించిన సమస్యలు జ్వరం, దగ్గు, ఎముకులు సంబంధించి పరీక్షలు చేస్తున్నామన్నారు. బిపి షుగర్ పరీక్షలు కూడా చేయబడతాయని అనంతరం ఉచితంగా మందులు ఇస్తున్నామన్నారు. డివిజన్లో ఉన్న ప్రజలందరూ దయచేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి:స్థానిక అన్నపూర్ణక్లాత్ మార్కెట్ ఎదుట శనివారం పొదుపు మహిళల ఆధ్వర్యంలో "ఆహా" క్యాంటీన్ "ను కావలి ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ. మాట్లాడుతూ, పొదుపుమహిళలు స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు తీసుకుని ఇలా వ్యాపారాలు పెట్టుకోవడం సంతోషదా యకమన్నారు. కార్యక్రమంలో 28వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి నున్నా మురళి, మెప్మా పి. డి.డి. రవీంద్ర, సి.ఎం.ఎం. భారతి, సి.సికొండయ్య తదితర సి.సి.లు, పొదుపుమహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-ఉదయగిరి:పట్టణంలోని ఇటీవల వరుస చోరీ ఘటనలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనరెడ్డి ఎట్టకేలకు కేసులు ఛేదించి ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన చోరీలు ఘటనలో పలువురును అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ వరుస చోరీలకు స్థానిక దిలార్ బావి వీధికి చెందిన మహమ్మద్ ఖాజా మహమ్మద్ నేరం ఒప్పుకోవడంతో యువకుడిని అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.

9న లోక్ అదాలత్

ప్రజాశక్తి-ఉదయగిరి: సెప్టెంబర్ 9వ తేదీన లోకదాలత్ నిర్వహిస్తు న్నట్లు ఉదయగిరి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ జే.అంజయ్య తెలిపారు. శనివారం కోర్టు ఆవరణంలో ఉదయగిరి సిఐ వి.గిరి బాబు, ఉదయగిరి, సీతారాంపురం, వరికుంట పాడు, దుత్తలూరు, మర్రిపాడు, వింజమూరు ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షణికావేశంలో జరిగిన కేసులను లోకదాలత్ ద్వారా రాజీ పడే కేసులు ఉంటే ఇరుగ్రూపుల సమ్మ తితో పరిష్కారం చేసుకోవచ్చని, అలాంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశ్రాంత విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-ఉదయగిరి:తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో విశ్రాంత విఆర్ఒ తిరుపతి అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మతి చెందారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబీకులు దగ్గర లేకపోవడంతో తహశీల్దార్ కార్యాలయంకి వచ్చేవారికి అర్జీలు రాస్తూ జీవనం సాగిస్తు న్నారు. ఇటీవల కాలంలో ఆరోగ్యం సహకరి ంచక పోయినా రోజులాగే కార్యాలయానికి వచ్చి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ జగదీష్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని మతుడికి నివాళులు అర్పించి బంధువుల నుండి కుటుంబీకులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మతుని వారితో వారి నివాస ప్రాంతం కు పంపించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రంలో అనారోగ్యంతో మతిచెందిన రాజుకి తన వారు ఎవరు లేనందున అన్నీ తానై ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు స్వయంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ రాజు కి తనవారు ఎవరూ లేనందున అంత్య క్రియలు నిర్వహించాల్సి వచ్చిందన్నారు.

రైస్ కుక్కర్ వితరణ

ప్రజాశక్తి-కావలి హ్యాపీ సేవా సంస్థ అధ్వర్యంలో అంగన్వాడి పాఠశాలకు 10 లీటర్స్, గంగారైస్ కుక్కర్‌ను శనివారం"హ్యాపీ"సేవాసంస్థవ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా అందించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు కావలి 108 లో పైలెట్ గా విధులు నిర్వ హిస్తున్న షెక్షావలి పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవూరు. ప్రభయ్య, సామజిక కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి, రాందుర్గా, నేలపాటి. మాధవ, మారుబోయిన. నాగరాజు, తలపల. కళావతి తదితరులు పాల్గొన్నారు.

30న అరుణాచలంకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-కావలి.:కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నామని, ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈబస్సులు ఆగస్టు 30వ తేది ఉదయం 8గంటలకు కావలిలో బయలుదేరి రాత్రికి అరుణాచలం చేరుతాయన్నారు. గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరి ఆగష్టు 31తేదీ సాయంత్రానికి కావలికి వస్తాయన్నారు. ఈ సర్వీసులకు సీట్ రిజర్వేషన్ చేయడం ప్రారంభించామన్నారు. గిరిప్రదక్షణకు వెళ్ళు కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని కోరారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

48వ సారి రక్తదానం

ప్రజాశక్తి-కావలి:మదర్ థెరిసా జయంతి సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండాపురం మండల రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో శనివారం 48వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవి ప్రకాష్ రక్తదానం చేసిన నవీన్ ని అభినందించారు. లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ మట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితాంతం వద్ధుల, వికలాంగుల, నిర్భాగ్యుల సేవకే అంకిత మయ్యారు. పద్మశ్రీ, భారతరత్న లాంటి అత్యున్నత పురస్కారాలు మదర్ థెరిస్సాకు అందించారు.కార్యక్రమంలో మంగళగిరి వేణుగోపాల్, ఎస్.ఐ.ఎస్.ఎఫ్. వ్యవస్థాపక అధ్యక్షులు షాజీద్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మ, శేషమ్మ, వల్లూరమ్మ పాల్గొన్నారు.

మట్టి అక్రమ తరలింపుపై చర్యలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని గంగపట్నం గ్రామంలో ఓ ప్రైవేట్ లేఅవుట్ కు అనుమతులు లేకుండా మట్టినీ తరలించడంపై శనివారం మైనింగ్ అధికారులు లేఅవుట్ ని పరిశీలించి లేఅవుట్ యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.కొంతకాలంగా ఈ లే అవుట్ కు రాత్రి పగలు తేడా లేకుండా మట్టిని విచ్చలవిడిగా తరలిస్తుంటే వి నేపథ్యంలో కొంతమంది గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు అందించారు. కలెక్టర్ ఉత్తర్వులతో మైనింగ్ అధికారులు ఎంత మట్టిని పోలేదు అని లేఔట్ లోని మట్టితో నింపిన విస్తీర్ణాన్ని కొలిచి సేకరించారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు మాట్లాడుతూ మట్టి తరలింపు పై విచారణ జరిపి త్వరలో లేఅవుట్ యజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. విష యాలలో మైనింగ్ మైనింగ్ అధికారులు ఇన్‌స్పెక్టర్ దేవి సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ హసీనాబాను పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిరోధంపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని ముంగమూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం బాల్యవి వాహాల నిరోధంపైచ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కావలి ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిణి సౌజన్య హాజరయ్యారు. బాలికలనుఉద్దేశించి మాట్లాడుతూ చిన్నవయసులో వివాహాలు చేసుకున్నందువలన కలిగే అనర్థాలు, దుష్పరిణామాలపై ప్రతి ఆడపిల్లకు అవగాహన ఉండాలన్నారు బాల్యవివాహాల నిరోధానికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్థాయిలో పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్తలు మహిళా సంరక్షణ కార్యదర్శిలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు చట్టవ్యతిరేక మన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి, మహిళాసంరక్షణ కార్యదర్శి సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందుబాటులో మినుము విత్తనాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రైతులకు అందుబాటులో మినుము విత్తనాలు ఉన్నట్లు కషి విజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ డి.నాగార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాల యం, వ్యవసాయ పరిశోధనా స్థానం, చినపావని లో టిబిజి-104 పునాది మినుము విత్తనం అందు బాటులో ఉన్నాయన్నారు. కిలో విత్తన ధర 130 రూపాయలతో కొనుగోలు చేయొచ్చని విత్తనం కావలసినవారు 8639858330 నంబరును సంప్రదించాలన్నారు.

CHANGE OF NAME

I, PATAN AMIR KHAN (Old Name) Resident Of D.No.3-1062-2, Sramika Nagar, Kothuru, Nellore-524004, SPSR Nellore dt, AP. Here by declare that I have Changed my name as **PATHAN AMEERKHAN** (New Name) S/o.PATHAN HASAN KHAN.

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.21/2017

పొల్లకాయల లక్ష్మమ్మ వగైరాలు - వాదులు

Vs

షేక్.హాజీబాషా వగైరాలు - ప్రతివాదులు

టు,

డి4. **షేక్.ఆరీఫా** తండ్రి లేట్ **హాజీబాషా**

డి5. **షేక్.ఆసీఫా** తండ్రి లేట్ **హాజీబాషా**

డి6. **షేక్.సాదిఖా** తండ్రి లేట్ **హాజీబాషా**

మోర్ సూపర్ మార్కెట్ వెనుక, సంతోష్ నగర్, కందుకూరు పట్టణం, నెల్లూరు జిల్లా.

పై దావాలో చనిపోయిన హాజీబాషా గారికి మమ్ములను వారసులుగా మరియు ప్రతివాదులుగా చేర్చినారు. మీరు ఇందు విషయమై మీ నోటీసు నిమిత్తం **తే13-09-2023ది** వాయిదా వేయబడినది. కావున పై వాయిదాకు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

టి. తిరుమల రావు

వాదుల తరపు న్యాయవాది.

In The Court of The Senior Civil Judge : Gudur

O.S.No. 2 / 2021

Pallamreddy Nagabhushanamma - Plaintiff

Vs

1. Bandi Renuka Reddy and 9 others - Defendants

Notice

D3. Konduru Srujanareddy, D/o Late **Konduru Venkata Sesha Reddy,** C/o Bandi Renuka Reddy, Rayaji Nagar, 3rd Lane, Near Childrens Park, Opp: Saibaba Temple, Nellore City-524002. SPSR Nellore District.

D10. Avula Dwaraka, W/o **Nageswara Rao,** R/o Jatlakonduru Village and Post, Bandepalli Panchayathi, Manubolu Mandal, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది:4-9-2023**న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎస్.మురళీ కృష్ణ, బి.టెక్., బి.ఎల్.,

వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

సెల్: **62812 83584**

In the Court of the Senior Civil Judge Court, Kavali.

E.P.No.1/2023

Nellore O.S.No.311/1993

Between:

Siddareddy Ramanareddy - DHR

VS,

1) **Siddareddy Krishna Prasad** (Died)
2) **Siddareddy Venkata ramanareddy**
3) **Siddareddy Nitya** - JDRs

To,

3rd JDR, **Siddareddy Nitya,** W/O **Utjal Kumar,** C/O Musalaiah, Door No.10-4-100, 3rd Cross Street, Chandramouli Nagar, A.K. Nagar, Nellore.

3వ JDR కు నోటీసు

ఈ నంబరున DHR కు రావలిసిన బాకీని వసూలు చేసుకొను నిమిత్తం ఈ నంబరున EP దాఖలు చేయగా శ్రీ కోర్టువారు సదరు EP లోని 2వ JDR అగు మీకు Rule -22 Notice నిమిత్తం **తే21-09-2023ది** నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆదినం **ఉదయం10.30 గంటలకు** శ్రీ కోర్టువారి ఎదుట హాజరై, మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసి ఉన్నది. హాజరు కాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ :**21-09-2023**

ఇట్లు

కె.శ్రీనివాసులురెడ్డి,

DHR తరుపు అడ్వకేట్, కావలి.